సాక్షి రంగారెడ్డి

శనివారం । 14 । జనవరి । 2023



వైభవంగా కల్యాణోత్సవం

కడ్తాల్‌లోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. 8లో▸



గాలిపటాల కొనుగోలు



యాచారం: కొత్తపల్లిలో క్రీడాపోటీలను ప్రారంభించి క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ



చేవెళ్ల: ముగ్గుల పోటీలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలె యాదయ్య తదితరులు

గాలిపటమా పదపద..

మార్కెట్‌లో ఆకట్టుకునేలా పతంగులు

మొయినాబాద్: సంక్రాంతి పండుగ అనగానే అందరికీ గుర్తొచ్చేది ముగ్గులు, గొబ్బిళ్లు, హరిదాసు కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు. వీటితోపాటు ఆకాశంలో విన్యాసాలు చేసే గాలిపటాలు. సంక్రాంతి వచ్చిందంటే చాలు పిల్లలు పతంగులు ఎగరేసేందుకు ఎంతో ఉత్సాహం చూపుతారు. వారిని ఆకర్షించేందుకు ఇప్పుడు మార్కెట్‌లోకి రకరకాల కైట్స్ వచ్చేశాయి. సినిమా హీరో హీరోయిన్ల ఫొటోలతోపాటు కార్టూన్ బొమ్మలు, భారతమాత, జాతీయ జెండా బొమ్మలతో ఉన్న గాలిపటాలను కొనేందుకు పిల్లలు ఎంతో ఆసక్తి చూపుతున్నారు. రూ.3 నుంచి రూ.100 వరకు వివిధ ఆకారాలు, సైజుల్లో అందుబాటులో ఉన్నాయి. ఎగరేసేందుకు ఉపయోగించే దారం ధరలు రూ.5 నుంచి 50 వరకు, మాంజా రూ.40 నుంచి రూ.200 వరకు చెరక్‌లు రూ.20 నుంచి 100 వరకు ఉన్నాయి. పతంగులు విక్రయించే ఆయా దుకాణాల వద్ద సందడి నెలకొంది.



పుష్ప హీరో అల్లు అర్జున్ బొమ్మతో..

చలో పల్లె'టూరు'

సంక్రాంతి వేళ గ్రామాలకు క్యూ

- సొంత ఊళ్లకు పయనం
- క్రీడా పోటీలు.. ముగ్గుల పోటీలు.. గాలిపటాలు ఎగరేసేందుకు రెడీ
- ఎక్కడ చూసినా సందడి వాతావరణం

యాచారం: పల్లెకు పండుగ కళ వచ్చింది. ఎక్కడెక్కడో స్థిరపడిన వారంతా సంక్రాంతికి సొంత ఊళ్లకు క్యూ కట్టారు. మూడు రోజుల (భోగి, సంక్రాంతి, కనుమ) సంబరాల కోసం సుదూర ప్రాంతాల నుంచి పయనమయ్యారు. ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో నిత్యం బిజీగా ఉండే వారు సైతం పండుగ వేళ సంతోషంగా గడపడానికి ఆసక్తి కనబరుస్తున్నారు. తల్లిదండ్రులు.. కుటుంబ సభ్యులు.. చిన్ననాటి స్నేహితులతో సరదాగా గడపడానికి బయలుదేరారు. శుక్రవారం సాయంత్రానికే తమ ఇళ్లకు చేరుకున్నారు. మహిళలు తమ ఇళ్ల ముందు రకరకాల ముగ్గులు వేసి.. గొబ్బెమ్మలు పెట్టి.. పిండివంటలు చేసేందుకు సిద్ధమయ్యారు. నువ్వా.. నేనా అనే రీతిలో వివిధ క్రీడా పోటీల్లో తలపడేందుకు యువత ఆసక్తి చూపిస్తోంది. చిన్నారులు వెరైటీ గాలిపటాలు ఎగురవేసేందుకు ఉత్సాహం కనబరుస్తున్నారు. ఇక తల్లిదండ్రులు చాలా రోజుల తర్వాత ఇంటికొచ్చిన కొడుకులు, కోడళ్లు, కూతుళ్లు, అల్లుళ్లు, మనవళ్లు, మనవరాళ్లకు రకరకాల వంటకాలు చేసిపెట్టేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు.

గుర్తుకొస్తున్నాయి..

పండుగకు ముందు నుంచే కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు తరలి వస్తుండడంతో ఎటు చూసినా సందడి వాతావరణం కనిపిస్తోంది. తమ చిన్ననాటి స్నేహితులతో కలిసి సరదాగా పొలం గట్లమీద తిరిగిన రోజులు.. చెరువులు, కుంటల్లో కాలక్షేపం కోసం చేపలవేట.. ఆడినఆటలు.. చేసిన అల్లరి గుర్తు చేసుకుంటున్నారు. కొంతమంది గ్రామాల్లో స్వచ్ఛంగా దొరికే ఈత కల్లు తాగుతూ ఎంజాయ్ చేస్తున్నారు. మహిళలు బంధువుల ఇళ్లకు వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ పిండి వంటల తయారీలో నిమగ్నమయ్యారు. సంక్రాంతి పండుగ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివస్తుండడంతో ఆయా గ్రామాల్లో క్రికెట్, వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడా పోటీలను నిర్వహిస్తున్నారు. రూ.వేలల్లో బహుమతులు ప్రకటిస్తూ ఆకర్షిస్తున్నారు.

ముక్క, చుక్కకు భారీ ఖర్చు..

సంక్రాంతి సంబరాల్లో పాల్గొనే వారు మద్యం, మాంసానికి భారీగా ఖర్చు చేయనున్నారు. దసరా పండుగకు స్వగ్రామాలకు వచ్చివెళ్లినవారంతా తిరిగి సంక్రాంతి పండుగకు గ్రామాలకు వస్తున్నారు. దీంతో ఆయా గ్రామాల్లోని బెల్టు దుకాణాల నిర్వాహకులు రూ.లక్షల్లో మద్యాన్ని తెచ్చి నిల్వ చేసినట్టు తెలుస్తోంది. మాంసం కోసం మేక పోతులు, గొర్రె పొట్టేళ్లు, నాటు కోళ్లను సిద్ధం చేశారు. నగరాల్లో నివసించేవారు గ్రామీణ ప్రాంతాల్లో ఉండే నాటుకోళ్ల మాంసం తినడానికి ఎక్కువగా ఆసక్తి చూపుతున్నారు. ఒక్కో నాటు కోడికి రూ.500 నుంచి రూ.2 వేలకు పైగా ఖర్చు చేసి కొనుగోలు చేస్తున్నారు. పండుగకు ఊళ్లకు వస్తున్నవారు తమ కుటుంబ సభ్యులు, బంధువులకు ఫోన్లు చేసి చెబుతుండడంతో నాటుకోళ్లకు భలే డిమాండ్ ఏర్పడింది. కాగా పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు చర్యలు చేపట్టారు.



రాయికల్ టోల్‌ప్లాజా వద్ద వాహనాల క్యూ

టోల్‌ప్లాజా వద్ద రద్దీ

షాద్‌నగర్: సంక్రాంతి పండుగ సందర్భంగా నగరవాసులు సొంత గ్రామాలకు పయనమవుతున్నారు. ఏపీలోని కర్నూల్, అనంతపురం, కడప తదితర ప్రాంతాలతో పాటు కర్ణాటక, మహబూబ్‌నగర్, గద్వాల వైపు 44వ జాతీయ రహదారి పైనుంచి వెళ్తున్నారు. దీంతో షాద్‌నగర్ పరిధిలోని జడ్చర్ల ఎక్స్‌ప్రెస్‌వే టోల్ ప్లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగిపోయింది. ప్రభుత్వం పాఠశాలలకు శుక్రవారం నుంచి సెలవులు ప్రకటించడంతో చాలామంది సొంత ఊరికి పయనం అవుతున్నారు. శుక్రవారం ఉదయం నుంచే 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కనిపించింది. రాయికల్ టోల్ ప్లాజా వద్ద వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. వాహనాలకు ఫాస్టాగ్ ఉండటంతో టోల్‌ప్లాజాలో ఆగకుండా సాఫీగా ముందుకు సాగుతున్నాయి. ఫాస్టాగ్ లేని లైన్‌లో టోల్ రుసుము చెల్లించేంత వరకు ఆగాల్సి వస్తోంది. ఫాస్టాగ్ లేని వాహనాలకు జాతీయ రహదారిపై ఉన్న బస్‌స్టాప్‌ల వద్ద ప్రైవేటు బ్యాంకుల వారు ప్రత్యేక కౌంటర్‌లను ఏర్పాటు చేశారు.

న్యూస్‌రీల్

కరెంటు తీగలతో జర జాగ్రత్త

సాక్షి, సిటీబ్యూరో: సంక్రాంతిని పురస్కరించుకుని చిన్నారులు తమ ఇళ్లపై, వీధుల్లో నిలబడి పైకెగరేసే గాలిపటాలు చివరికి తోక తెగిన పక్షిలా కిందికి వచ్చి ఇంటిముందున్న విద్యుత్ తీగల మధ్య చిక్కుకుంటున్నాయి. వీటికి ఉన్న మాంజా వైర్లకు చుట్టుకోవడం, తీసే క్రమంలో పిల్లలు బలవంతంగా కిందికి లాగడంతో వైర్లు ఒకదానికొకటి మెలికపడుతున్నాయి. ఫలితంగా షార్ట్‌సర్క్యూట్‌తో సబ్‌స్టేషన్లలో ఫీడర్లు ట్రిప్పవుతున్నాయి. గృహాలు, వాణిజ్య సంస్థలు, పరిశ్రమలకు సరఫరా నిలిచిపోతోంది. తాజాగా శుక్రవారం రసూల్‌పుర, రామానుజానగర్, ముషీరాబాద్ ఫ్రెండ్స్ కాలనీ, రాంనగర్ ఎంసీహెచ్ కాలనీ, గుడ్డిబౌలి, సిక్‌విలేజ్, కుత్బుల్లాపూర్, ఓల్డ్‌బోయినపల్లి, రాజేంద్రనగర్, కోమటివాడి, నందనవనం ప్రాంతాల్లో పతంగుల కారణంగా షార్ట్ సర్క్యూట్ తలెత్తి వైర్లు తెగిపడ్డాయి. ఆయా ఫీడర్ల పరిధిలోని కాలనీలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. 'పతంగ్‌కి ఉన్న మాంజాను బలవంతంగా కిందికి లాగడం వల్ల వైర్లు మెలికపడి షార్ట్‌సర్క్యూట్‌లు వెలుగు చూస్తున్నాయి. విద్యుత్ సరఫరా నిలిచిపోతోంది. సాధ్యమైనంత వరకు విద్యుత్ లైన్ల కింద ఎగురవేయొద్దు' అని సీపీడీసీఎల్ సీఎండీ రఘుమారెడ్డి సూచించారు.

పేదింటి ఆడబిడ్డలకు అండ

- కల్యాణలక్ష్మి, షాదీముబారక్‌తో భరోసా
- లబ్ధిదారులకు చెక్కుల పంపిణీలో మంత్రి సబితారెడ్డి



కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను పంపిణీ చేసిన మంత్రి సబితారెడ్డి

మహేశ్వరం: పేదింటి ఆడబిడ్డలకు కేసీఆర్ మేనమామలా కల్యాణ లక్ష్మి, షాదీముబారక్‌తో అండగా నిలుస్తున్నారని విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. ఎంపీడీఓ సమావేశ హాలులో శుక్రవారం మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం నిరంతరం పని చేస్తోందని తెలిపారు. మహిళల కష్టాలు తీర్చేందుకు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ తాగునీటిని అందిస్తున్నారని గుర్తు చేశారు. కల్యాణలక్ష్మికి దరఖాస్తు చేస్తే చాలు ఎవరి ప్రమేయం, పైరవీ లేకుండా సాయం అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో ఎంపీపీ కోరుపోలు రఘుమారెడ్డి, వైస్ ఎంపీపీ సునితా అంధ్యానాయక్, తహసీల్దార్ మహమూద్ అలీ,ఎంపీడీఓ నర్సింహ, ఉపతహసీల్దార్ నవత, ఆర్‌ఐలు పావని, స్వర్ణకుమారి,వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎస్.ఆనందం,బీఆర్‌ఎస్ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హన్మగళ్ల చంద్రయ్య,మండల కోఆప్షన్స్ సభ్యుడు సయ్యద్ అదిల్ అలీ,పలు గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపీటీసీలు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

తుక్కుగూడ: యువతకు క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని మంత్రి సబితారెడ్డి పేర్కొన్నారు. మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం నేషనల్ యూత్ డే 2023–24 సందర్భంగా తుక్కుగూడ మున్సిపాలిటీ యూత్- పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్ ఆధ్వర్యంలో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. క్రీడాకారులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం ప్రతి పల్లె, పట్టణంలో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో పహాడీషరీఫ్ సీఐ కిరణ్‌కుమార్, డీఐ కాశీవిశ్వనాథ్, ఎస్‌ఐలు అజయ్‌కుమార్, మధుసూదన్, నయీముద్దీన్, మున్సిపల్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు జల్లాల లక్ష్మయ్య, వైస్ చైర్మన్ భవాని వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు రవినాయక్, సుమన్, నాయకులు శ్యామేల్ రాజు, సప్పిడి రాజు, బూడిద శ్రీకాంత్, శ్రీనివాస్, బుచ్చిరెడ్డి, శివశంకర్, శ్రీలత, పద్మ, సురేష్, రాజు, ప్రభాకర్, యూత్ సభ్యులు క్రీడాకారులు పాల్గొన్నారు.

జంతువులకు వెచ్చగా..









సాక్షి, సిటీబ్యూరో : ఉత్తరాది నుంచి వీస్తున్న శీతల గాలులు సిటీజనులకు వణుకు పుట్టిస్తున్నాయి. చలి తీవ్రత పెరిగి నగరవాసులు రకరకాల ఇబ్బందులు పడుతున్నారు. మన పరిస్థితే ఇలావుంటే.. మూగజీవాలది ఇంకెలావుంటుందో అర్థం చేసుకోవచ్చు. చలికి గజగజ వణికే మూగ జీవాలకు వెచ్చదనం కల్పించేందుకు నెహ్రూ జంతు ప్రదర్శనశాల యంత్రాంగం ప్రత్యేక ఏర్పాట్లు చేపట్టింది. చలి ప్రభావం నుంచి తట్టుకునేలా జంతువులు ఉండే ఎన్‌క్లోజర్‌ల వద్ద ప్రత్యేక చర్యలు తీసుకుంది. ఎన్‌క్లోజర్‌లోకి చలిగాలులు ప్రవేశించకుండా కిటికీలకు అడ్డంగా గన్నీ బ్యాగులను కట్టారు. వేడి వాతావరణం ఉండేలా హీటర్లు, యూవీ లైట్లను అమర్చారు. పక్షుల కోసం వెదురు బుట్టలు, కుండలు పెట్టారు. ఎన్‌క్లోజర్ కింది భాగంలో చల్లగా ఉంటుంది. దీన్ని నివారించేందుకు నేలపై చెక్కలు, ఎండుగడ్డి వేశారు. అలాగే ఆహారంలోనూ మార్పులు చేశారు. టైగర్ మోట్, లయన్ మోట్, ప్రైమేట్స్, లాకోన్స్, సమ్మర్ హౌస్, స్మాల్ క్యాట్ ఎన్‌క్లోజర్, లయన్ సఫారీ పార్క్, టైగర్ సఫర్ పార్క్ నైట్ హౌస్‌లలో హీటర్లు పెట్టారు. ఏనుగు కందకాలలో, జిరాఫీ రాత్రి గృహాల్లో దోమలు, శీతాకాలపు గాలులను నివారించడానికి వేప ఆకును కాల్చుతున్నారు. శీతల గాలి నుంచి పక్షులు, వన్యప్రాణులు తమను తాము రక్షించుకోవడానికి, గుడ్లు పెట్టడానికి, గూడు కట్టుకోవడానికి ఇన్సులేటింగ్ మెటీరియల్‌గా గంపస్, మకాస్ ప్రాంతంలో మట్కాస్, న్యూ ఏవియరీని అమర్చినట్లు జూ క్యూరేటర్ రాజశేఖర్ తెలిపారు.

అయ్యో.. పాపం

బాలింతల మృత్యుఘోష!

- మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో ప్రసవం ...ఇద్దరు బాలింతలకు సీరియస్
- హుటాహుటిన గాంధీకి తరలింపు... చికిత్స పొందుతూ ఇద్దరు మృతి
- వైద్యుల నిర్లక్ష్యం వల్లేనని బంధువుల ఆరోపణ



మృతురాలు సిరివెన్నెల | సిరివెన్నెలకు పుట్టిన పాప



మృతురాలు శివాని | శివానికి పుట్టిన మగబిడ్డ

సాక్షి, సిటీబ్యూరో/మలక్‌పేట్/గాంధీ ఆస్పత్రి: ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఆస్పత్రిలో కుటుంబ నియంత్రణ చికిత్సలు వికటించి నలుగురు మహిళలు మృతి చెందిన అంశాన్ని ఇంకా పూర్తిగా మరిచిపోక ముందే..తాజాగా గురువారం రాత్రి మలక్‌పేట ఏరియా ఆస్పత్రిలో ప్రసవించిన ఇద్దరు మహిళలు మృత్యువాత పడ్డారు. కేవలం గంట వ్యవధిలోనే ఆ ఇద్దరు తల్లులు కన్నుమూయడం విషాదం నింపింది. సిజేరియన్‌కు ముందు గర్భిణుల ఆరోగ్య పరిస్థితిని అంచనా వేయకపోవడం, వైద్య పరీక్షలు నిర్వహించకపోవడం, సిజేరియన్ చేసిన ప్రదేశాన్ని సరిగా శుభ్రం చేయకుండానే కుట్లు వేయడం వల్లే మృతిచెందారని బంధువులు ఆరోపించారు. ఈ మేరకు శుక్రవారం ఆస్పత్రి ముందు ఆందోళనకు దిగారు. పోస్టుమార్టం రిపోర్ట్ ఆధారంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని టీవీవీపీ కమిషనర్ హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించారు. అయితే ఈ మొత్తాన్ని తీసుకునేందుకు కుటుంబ సభ్యులు నిరాకరించారు. ఇదిలా ఉంటే శుక్రవారం ఉదయం డీఎంఈ రమేష్‌రెడ్డి, డీఎంఅండ్‌హెచ్ఓ వెంకటిలు గాంధీకి చేరుకుని సూపరిటెండెంట్ రాజారావు సహా, గైనకాలజీ వైద్యులతో ప్రత్యేకంగా సమావేశమై బాలింతల మృతికి దారితీసిన పరిస్థితులపై ఆరా తీశారు.

రెండో కాన్పుకోసం వచ్చిన సిరివెన్నెల..

నాగర్ కర్నూలు జిల్లా వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే మహేష్ భార్య సిరివెన్నెల (25) రెండో కాన్పు కోసం సోమవారం ఆస్పత్రిలో చేరారు. వైద్యులు ఆమెకు బుధవారం సిజేరియన్ చేశారు. ఆడ బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత కొద్ది సేపటికే పల్స్ రేట్ ఒక్కసారిగా పడిపోయింది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో అత్యవసర వైద్య సేవల పేరుతో వైద్యులు ఆమెను గాంధీకి తరలించారు. 2డీ ఎకో పరీక్ష సహా ఇతర వైద్య పరీక్షలు చేశారు. గురువారం రాత్రి పది గంటలకు మరణించింది. అయితే ఆమె గత ఐదు రోజులుగా డెంగీ జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఆస్పత్రి వైద్యులు ఈ విషయాన్ని గుర్తించకుండా ఆమెకు సిజేరియన్ చేయడం, ప్లేట్‌లెట్స్ సంఖ్య పడిపోవడానికి కారణమయ్యారని మృతురాలి భర్త మహేష్ ఆరోపించారు. వీరికి ఏడాదిన్నర పాప కూడా ఉంది. ఆ పాప గుక్కపట్టి ఏడుస్తుండగా...అప్పుడే పుట్టిన శిశువు కనీసం ముర్రుపాలకు కూడా నోచుకోలేదని బంధువులు విలపించారు.

తొలి కాన్పు కోసం వచ్చిన శివాని

సైదాబాద్ పూసలబస్తీకి చెందిన రవీందర్, వెంకట లక్ష్మి కుమార్తె శివాని(25) మొదటి కాన్పు కోసం కుటుంబ సభ్యులు ఆమెను ఈనెల 10 తేదీన ఏరియా ఆసుపత్రిలో చేర్పించగా.. వైద్యులు బుధవారం ఉదయం సిజేరియన్ చేశారు. మగబిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత ఆమె అకస్మాత్తుగా విరేచనాలతో బాధపడింది. ఆరోగ్య పరిస్థితి విషమించడంతో వైద్యులు ఆమెను గాంధీ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. అయితే బాలింత మరణానికి థైరాయిడ్ కారణమని వైద్యులు చెబుతుండగా, సిజేరియన్ తర్వాత కుట్లు వేసే సమయంలో సరిగా శుభ్రం చేయక పోవడం వల్లే తన భార్య చనిపోయిందని, ఆరోగ్యంగా ఉన్న తన భార్య మృతికి ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యమే కారణమని ఆమె భర్త జగదీష్‌కుమార్ ఆరోపించారు.

నిమ్స్‌కు మరో ఎనిమిది మంది బాలింతలు

మలక్‌పేట్ ఏరియా హాస్పిటల్‌లో ఇద్దరు బాలింతల మృతితో వైద్యారోగ్యశాఖ అలర్ట్ అయింది. ఏ ఒక్కరికి ఇబ్బంది కాకుండా ముందస్తు చర్యలు చేపట్టింది. దానికి గల కారణాలపై ఆరా తీసింది. మొత్తం 10 మందికి సిజేరియన్లు జరగ్గా ఇందులో ఇద్దరు మృతి చెందారని, మెరుగైన వైద్యం కోసం మిగతా 8 మంది బాలింతలను నిమ్స్‌కు తరలించారు. ప్రస్తుతం ఆ 8 మంది బాలింతల ఆరోగ్యం నిలకడగానే ఉందని, కేవలం అబ్జర్వేషన్ కోసం మాత్రమే నిమ్స్‌కు తరలించారని నిమ్స్ వైద్యులు వెల్లడించారు.

ఆందోళనలు..ఆర్తనాదాలు

గురువారం రాత్రి గంట వ్యవధిలో ఇద్దరు బాలింతలు మృతి చెందడంతో అప్పటికే ఆస్పత్రిలో చేరిన గర్భిణులు, బాలింతలు, వారి బంధువులు ఉలిక్కిపడ్డారు. వైద్యుల నిర్లక్ష్యం వల్లే రెండు నిండు ప్రాణాలు కోల్పోవాల్సి వచ్చిందని మృతుల బంధువులు ఆరోపించారు. కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం ఉదయం 9 గంటలకు మలక్‌పేట్ ఏరియా ఆసుపత్రి ఆవరణలో ఆందోళనకు దిగారు. బాధితుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలీసులు భారీగా అక్కడికి చేరుకుని ఆందోళనకారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. శిశువులను నిలోఫర్ ఆస్పత్రికి తరలించేందుకు వాహనం సమకూర్చినా తీసుకెళ్లేందుకు నిరాకరించారు. శిశువులను చూపిస్తూ కన్నీరుమున్నీరుగా విలపించారు. బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీ నాయకులు బాధిత కుటుంబాలకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నారు. ఇదే సమయంలో స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాల ఆసుపత్రిలో ఆందోళన చేస్తున్న బాధితులను పరామర్శించారు. వైద్యుల నిర్లక్ష్యాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బాధితులకు న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు.





ఏరియా ఆసుపత్రి ఆవరణలో బంధువుల రోదనలు

"చర్యలు తీసుకుంటాం

ఈ ఘటనపై నిపుణుల కమిటీతో విచారణ చేయిస్తాం. కుటుంబ సభ్యుల ఆరోపణల నేపథ్యంలో విచారణ చేసి చర్యలు బాధ్యులపై చర్యలు తీసుకుంటాం. ఆస్పత్రిలో 11 మంది డెలివరీ కాగా వీరిద్దరూ మినహా మిగతా వారంతా ఆరోగ్యంగా ఉన్నారు.

– టీవీవీపీ కమిషనర్ డాక్టర్ అజయ్‌కుమార్

రూ.5 లక్షలు ఎక్స్‌గ్రేషియా

ఇద్దరు బాలింతలు పేద కుటుంబాలకు చెందిన వారు. గాంధీ ఆసుపత్రిలో వేర్వేరు కారణాలతో చనిపోయారు. ఎమ్మెల్యే బలాల కలెక్టర్‌తో మాట్లాడారు. బాధిత కుటుంబానికి ఆదుకోవడానికి రూ.5 లక్షలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోరారు. ఫ్యామిలీ వెల్ఫేర్ ఫండ్ నుంచి రూ.4 లక్షలు, కలెక్టర్ ఫండ్ నుంచి రూ.1 లక్ష మొత్తం రూ.5 లక్షలు బాధిత కుటుంబాలకు అందజేస్తాం. – ఆర్డీవో వెంకటేశ్వర్లు

అధ్యయనం చేస్తున్నాం

ఇద్దరు బాలింతల మరణాలకు గల కారణాలపై అధ్యయనం చేస్తున్నాం. సిరివెన్నెల, శివానిలను గురువారం రాత్రి గాంధీకి తీసుకురాగా ఐసీయులో చేర్పించి వైద్యపరీక్షలు చేశాం. చికిత్స పొందుతూ అర్ధరాత్రి తర్వాత ఇరువురు మృతి చెందారు. మృతుల హెల్త్ రిపోర్ట్, మలక్‌పేట ఆస్పత్రిలో అందించిన వైద్యం, పోస్టుమార్టం నివేదిక తదితర అంశాలను క్రోడీకరించి పూర్తిస్థాయి నివేదిక రూపొందిస్తాం.

– డాక్టర్ రాజారావు, సూపరింటెండెంట్, గాంధీ"

నాలుగు ఇసుక ట్రాక్టర్లు సీజ్

మాడ్గుల: మండల పరిధిలోని సుద్దపల్లి, ఇర్విన్ వాగుల నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను శుక్రవారం అదుపులోకి తీసుకున్నట్లు సీఐ కృష్ణమోహన్ తెలిపారు. సీఐ తెలిపిన ప్రకారం.. సుద్దపల్లి వాగు, ఇర్విన్ వాగు నుంచి అనుమతి లేకుండా ఇసుక తరలిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టగా నాలుగు ట్రాక్టర్లు పట్టుబడ్డాయన్నారు. ఈ ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించి ట్రాక్టర్ల యజమానులు, డ్రైవర్లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

వైభవంగా కల్యాణోత్సవం

కడ్తాల్: మండల కేంద్రంలోని లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయంలో శుక్రవారం గోదా రంగనాథస్వామి కల్యాణోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో భాగంగా గ్రామానికి చెందిన మాధవి, రమేశ్‌చారి దంపతులు పుస్తె మెట్టెలు సమర్పించారు. బాచిరెడ్డి మంజుల, నరేందర్‌రెడ్డి దంపతులు ఆలయ అలంకరణ, స్వామి వారికి పట్టువస్త్రాలు అందించారు. ఈ కల్యాణోత్సవానికి భక్తులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వామి నామస్మరణతో గ్రామంలో ఆధ్యాత్మిక వెల్లివిరిసింది. అనంతరం భక్తులను అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ వేడుకల్లో నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, ఎంపీపీ కమ్లీమోత్యానాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, ఎంపీటీసీ సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, ఉప సర్పంచ్ రామకృష్ణ, మాజీ సర్పంచ్ వేణుగోపాల్, అర్చకులు రఘు, శ్రీధర్, శ్రీమన్నారాయణ, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


వేడుకల్లో పాల్గొన్న ఎంపీ రాములు, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, ప్రజాప్రతినిధులు

ధనాధన్ టోర్నీకి వేళాయె..

సాక్షి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నీకి ఎంట్రీల ఆహ్వానం

SAKSHI SAKSHI DIGITAL MEDIA GROUP | SPL SAKSHI PREMIER LEAGUE

బ్యాట్ పట్టుకొని బంతిని బౌండరీ దాటించాలని ఉందా? బుల్లెట్ వేగంతో బంతులు వేస్తూ వికెట్లను గిరాటేయాలని ఉందా? మెరుపు వేగంతో కదులుతూ బ్యాటర్లను రనౌట్ చేయాలని ఉందా? క్రికెట్ ఆడేద్దామని.. మనలోని ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని మనసులో బలమైన కోరిక ఉంటే సరిపోదు.. దానికి వేదిక కూడా కావాలిగా! ఇలాంటి ఔత్సాహిక క్రికెటర్లు తమ కలలు నెరవేర్చుకునేందుకు మళ్లీ సమయం వచ్చేసింది. మరో ఆలోచన లేకుండా ముందుగా మీ జట్టును తయారు చేసుకొని ఎంట్రీలు పంపించండి.. ఆ తర్వాత సమరానికి సై అనండి.

ఔత్సాహిక క్రికెటర్లకు సువర్ణావకాశాలు కల్పించాలనే సదుద్దేశంతో సాక్షి మీడియా గ్రూప్ ఆధ్వర్యంలో ఈ నెల(జనవరి) నాలుగో వారంలో సాక్షి ప్రీమియర్ లీగ్ (ఎస్‌పీఎల్) క్రికెట్ టోర్నీ నాలుగో సీజన్ మొదలుకానుంది.

టోర్నీ ఫార్మాట్..

ముందుగా జిల్లా, ప్రాంతీయ, రాష్ట్ర స్థాయిలో నాకౌట్ పద్ధతిలో మ్యాచ్‌లు జరుగుతాయి. ఈ మ్యాచ్‌లను 10 ఓవర్లపాటు నిర్వహిస్తారు. జిల్లా స్థాయిలో విజేతగా నిలిచిన జట్లు ప్రాంతీయ స్థాయి టోర్నీకి అర్హత సాధిస్తాయి. ఈ మ్యాచ్‌లను 20 ఓవర్లపాటు నిర్వహిస్తారు. ప్రాంతీయ స్థాయి టోర్నీ విజేతలు రాష్ట్ర స్థాయిలో రౌండ్ రాబిన్ లీగ్ పద్ధతిలో టైటిల్ కోసం తలపడతాయి. ఉమ్మడి జిల్లాలే ప్రాతిపాదికగా ఎంట్రీలు స్వీకరిస్తారు.

ఎంట్రీ ఫీజు..

ఈ టోర్నీలో పాల్గొనాలనుకునే జట్లు రూ.1,500 ఎంట్రీ ఫీజుగా చెల్లించాల్సి ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆన్‌లైన్‌లోనూ, ఆఫ్‌లైన్ పద్ధతిలోనూ చెల్లించవచ్చు. వివరాలకు సాక్షి జిల్లా యూనిట్ కార్యాలయంలో సంప్రదించాలి. https://www.arenaone.in/registration వెబ్‌సైట్‌లోనూ వివరాలు లభిస్తాయి. ఎంట్రీలను ఈ నెల 22తేదీలోపు పంపించాలి.

ఏ ఏ విభాగాల్లో...

ఈ లీగ్‌ను రెండు కేటగిరీల్లో నిర్వహిస్తారు. అండర్-19 జూనియర్ స్థాయిలో (1 జనవరి 2003 తర్వాత జన్మించి ఉండాలి). అండర్-25 సీనియర్ స్థాయిలో (1 జనవరి 1997 తర్వాత జన్మించి ఉండాలి) వేర్వేరుగా నిర్వహిస్తారు.

జూనియర్ స్థాయిలో ఆడేందుకు జూనియర్ కాలేజీ జట్లకు, సీబీఎస్‌ఈ స్కూల్ (ప్లస్ 1, 2) జట్లకు, ఐటీఐ, పాలిటెక్నిక్ జట్లకు అర్హత ఉంది. సీనియర్ స్థాయిలో ఆడేందుకు డిగ్రీ, పీజీ, మెడిసిన్, ఇంజనీరింగ్, ఫార్మా కాలేజీ జట్లకు అవకాశం కల్పిస్తారు.

ఎన్ని జట్లకు అవకాశం..

ఒక్కో కాలేజీ నుంచి గరిష్టంగా రెండు జట్లను పంపించే వెసులుబాటు ఉంది. రెండు జట్లు కూడా వేర్వేరుగా ఎంట్రీ ఫీజు చెల్లించాలి. ఒక జట్టులో ఆడే ఆటగాడు మరో జట్టుకు ఆడకూడదు. మ్యాచ్‌లు ఆడే సమయంలో ఆటగాళ్ల వయసు ధ్రువీకరణ పత్రాలను చూపించాల్సి ఉంటుంది. మ్యాచ్ సమయంలో ఇరుజట్ల ఆటగాళ్లు తమ కళాశాల గుర్తింపు కార్డు (ఒరిజినల్) చూపించాలి. మ్యాచ్ జరిగే సమయంలో బ్యాటర్స్, వికెట్ కీపర్ తప్పనిసరిగా హెల్మెట్లు, లెగ్ ప్యాడ్‌లు, అండర్ గార్డ్స్, హ్యాండ్ గ్లౌవ్స్, వైట్ డ్రెస్, వైట్ షూస్ ధరించాలి.

ఇతర వివరాలకు నిర్వాహకులను సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: **96665 72244**

గమనిక: అన్ని విషయాల్లో నిర్వాహకులదే తుది నిర్ణయం.

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా నా క్లైంట్లు 1) పిల్లనగ్రోవి కృష్ణ S/o పిల్లనగ్రోవి మల్లేష్, వయస్సు: 46 సం॥లు, వృత్తి: వ్యాపారము, నివాసము: ఇం.నెం. 12-142, నెహ్రూ కాలనీ, షాద్ నగర్, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, 2) చంద్రగిరి మహేష్ S/o మల్లాద్రి, వయస్సు: 29సం॥లు, వృత్తి:వ్యాపారము, నివాసము: ఇం.నెం. 8-90/ఏ, శ్రీనగర్ కాలనీ, షాద్‌నగర్, ఫరూఖ్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా గార్ల ఆదేశానుసారముగా నా క్లైంట్లు రంగారెడ్డిజిల్లా, ఫరూఖ్ నగర్ మండలం, ఎలికట్ట గ్రామ శివారులోని సర్వే నెంబరు 168/ఒ1ఆ/1 లోని భూమి విస్తీర్ణం 13 గుంటలు కొనుగోలు చేయదలచి గణనీయమైన మొత్తమును బయానాగా ఇచ్చి ఉన్నారు. కావున ఇట్టి భూ లావాదేవీలపైన ఎవరికైనా ఎలాంటి హక్కు టైటిల్, క్లైములు, వ్యాజ్యములు ఇతరత్రాలు ఏమైనా కలిగియున్నచో వారు సంబంధిత మరియు ఒరిజినల్ డాక్యుమెంట్లతో ఐదు (5)రోజుల్లోగా దిగువ చిరునామా వద్ద దిగువ సంతకం దారుకు సంప్రదించవచ్చు. లేని పక్షంలో సదరు భూ లావాదేవీ పూర్తి చేసుకోబడుతుంది మరియు ఆ తర్వాత వచ్చే ఎట్టి క్లైములు మరి ఏ విధమైనటువంటి అక్షేపణలు అంగీకరించబడవు అని తెలపడమైనది.

షెడ్యూల్ ఆస్తికి హద్దులు: తూర్పు: చల్లా శ్రీరామ్ రెడ్డి గారి పెగా భూమి, పడమర: సర్వేనెం. 168 ఇతరుల భూమి, ఉత్తరం : రోడ్డు, దక్షిణం: అర్ల మణెమ్మ గారి భూమి.

సం/E.గోపాల చారి అడ్వకేట్, షాద్ నగర్. సెల్: 9603423853

హనుమాన్ ఆభరణాల చోరీ



కేశంపేట: హనుమాన్ అలంకరణ ఆభరణాలను గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. ఈ ఘటన మండల పరిధిలోని లేమామిడి గ్రామ శివారులో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు, గ్రామస్తులు తెలిపిన ప్రకారం .. లేమామిడి గ్రామ శివారులో ఆంజనేయస్వామి ఆలయం నిర్మాణంలో ఉంది. ఈ ఆలయంలో ప్రతీ మంగళ, శనివారం గ్రామానికి చెందిన మఠం శ్రీశైలం పూజలు నిర్వహిస్తుంటాడు. శుక్రవారం తెల్లవారుజామున గ్రామానికి చెందిన బాల్‌రెడ్డి పూజల నిమిత్తం ఆలయానికి వెళ్లాడు. ఆలయం తాళం విరగొట్టి ఉన్నట్టు గుర్తించి గ్రామస్తులకు సమాచారం ఇచ్చాడు. గ్రామస్తులు గుడికి వచ్చి పరిశీలించగా హనుమంతి వెండి తాపడం ఆభరణాలు దొంగిలించినట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ.30వేలు ఉంటుందని సర్పంచ్ శ్రీశైలం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ ధనుంజయ్ తెలిపారు.

కూలీలపై చిన్నచూపు తగదు

సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు రాంరెడ్డి

ఇబ్రహీంపట్నం రూరల్: కేంద్ర ప్రభుత్వానికి కూలీలపై చిన్నచూపు తగదని సర్పంచ్‌ల ఫోరం జిల్లా అధ్యక్షుడు బూడిద రాంరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ కూలీలకు ఇవ్వాల్సిన నిధులను కేంద్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాలుగు నెలలుగా వారికి ఉపాధి హామీ పనుల కూలీ చెల్లించకపోవడంతో పండగపూట పస్తులుండాల్సిన దుస్థితి ఏర్పడిందన్నారు. పీఎఫ్‌ఎంఎస్ అకౌంట్ల నుంచి గ్రామ పంచాయతీలు ఇంతకు ముందు జనరేట్ చేసిన చెక్కులను సంబంధించిన పేమెంట్స్ మాత్రమే చెల్లించారన్నారు. పంచాయతీ సిబ్బంది జీతాలు, విద్యుత్ బిల్లులు ఐఎఫ్‌ఎంఎస్ నిధుల నుంచి చెల్లించామన్నారు. ఎస్‌ఆర్‌ఈజీఎస్ నిధులు అంటేనే కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. రైతులు నిర్మించిన కల్లాలకు కేంద్ర ప్రభుత్వం కొర్రీలు పెట్టి రూ.152 కోట్లు తిరిగి కేంద్రానికి చెల్లించాలని చూస్తోందన్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి పంచాయతీలకు రావాల్సిన నిధులు చెల్లించాలని, లేదంటే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు యాదగిరి, బల్వంత్‌రెడ్డి, భాస్కర్‌గౌడ్, గీతారెడ్డి, కవిత, మల్లీశ్వరి, జ్యోతి, అరుణ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రాంరెడ్డి

సాక్షి క్లాసిఫైడ్స్

Real Estate

■ పండుగ ఆఫర్ 20గ్రా. గోల్డ్ ఫ్రీ, 1/2 ఎకరం 11లక్షలు. ఎర్రచందనం చెట్లపై కోట్ల ఆదాయం. 100అ రోడ్డు, 22 సెం. లో పెరిగిన మొక్కలు కలవు. ఫోన్ : 8801803689. [HA-89937]

BUILDING & CONSTRUCTION

■ SVS Building & Construction 1500 for Sft. కస్టమర్ చాయిస్‌తో 100% వాస్తుతో హౌస్ కన్‌స్ట్రక్షన్ చేసి ఇవ్వబడును. సంప్ర 8142364118, 7032495920. [H-792804]

FLAT FOR SALE

■ జూబ్లీహిల్స్ రోడ్ నెం. 86, 1st. ఫ్లోర్, 3BHK 2400 Sft. UDS 100 (సర్వెంట్ రూం) & బంజారాహిల్స్ రోడ్ నెం. 14 E/F 3 BHK 1800 Sft & ఫిల్మ్‌నగర్ 2400 Sft. 3BHK (New) 2 కార్స్ పార్కింగ్ N. రాఘవ రెడ్డి. ఫోన్ : 9848087754. [H-793301]

■ BJ's Nirvana, 2BHK & 3BHK Deluxe Flats for Sale, Panchsheel Road No. 9, Suchitra. Ph: 9502986982, 9959564064. [HA-2656]

■ Premium Project Near Habsiguda Last 5 3BHK Flats for Sale, Gated Community, Club House, Swimming Pool, Fully Completed Must See. Call : 8897323735. [H-776649]

■ 2BHK Flat, 1130sft. East Facing. 4th Floor Lift & Carparking. Ravindranagar Colony, at Habsiguda St. No. 8. Ph: 9291800481. [HA-10032]

■ East Hyderabad Near Infosys, Premium 3BHK Flats, Gated Community, Club House, Modern Amenities. Just Rs. 4399 Per Sft. Call : 9502759933. [H-776650]

HOUSE FOR SALE

■ 2 BHK Flats & INDP Houses with Furniture HMDA, Near Hayathnagar, Gated Community, Loans, B. Bheem Reddy Ph: 8885060741, 9700974808 [HA-10026]

■ House For Sale : Prime Located House No.12-7-133-109/1, Sq.Yards : 213.33, Habeeb Nagar, Moosapet, Hyderabad. Contact : 94941 43207. [NA-5246]

LAND FOR SALE

■ జనవహడ్ మెయిన్ రోడ్ ఫేసింగ్ 25 ఎకరాల అగ్రికల్చర్ భూమి. ఫుల్ నీటి సదుపాయంతో అమ్మకం. దామెరచర్ల దగ్గర, నల్గొండ జిల్లా. సంప్ర : 9115842234, 8499870866. [H-776444]

■ గజాల్లో కాదు ఎకరాల్లో భూమిలో పెట్టుబడి పెట్టండి. హైదరాబాద్ చేవెళ్ల దగ్గర, అర ఎకరం 70లక్షలు/1 ఎకరం 1.40 కోట్లు, క్లబ్ హౌస్ కూడకలదు. ఫోన్ : 9951297569. [HA-868]

■ Vijayawada Highway 30Km From LB Nagar Near MSME Malkapur Total 8 Acres (Totally/Partly) For Sale. Ph: 9440869491, 9440869494. [HA-10039]

LEASE / RENT

■ Sagar Road Ragannaguda, Opp: Deccon Bawarchi Hotel, Commercial Ground & 1st Floor, Each 1650 Sft. Offices, Banks & 2nd Floor for Family. Ph: 9246193810. [H-792951]

PLOT FOR SALE

■ నారాయణఖేడ్ లో 369 ఎకరాల మెగా వెంచర్లో ఎర్ర చందనం మొక్కలతో & Free Resort తో కలిగిన 605 SQD కేవలం 5 లక్షలు, మార్కెటింగ్ టీం కావలెను. ఫోన్ : 9000838648. [H-792718]

■ రాజాపూర్ @NH-44 దగ్గర 0% ఇంట్రెస్ట్ తో 30 నెలల EMIతో అన్ని డెవలప్‌మెంట్‌తో 147 గజల 'MUDA' లేఅవుట్ ఓపెన్ Plots కలవు. ఫ్రీ సైట్ విజిట్ కు సంప్ర.: 9949695027. [HA-876]

■ గుంటూరు సిటీ, అమరావతి రోడ్డు గోరంట్ల & లాం గ్రామాల పరిధిలోని మీ పాత ప్లాట్స్‌ను అమ్మదలచిన వారు అర్జంటుగా సంప్ర. ✆ 8184955577 [B-249]

■ హైదరాబాద్‌కి దగ్గరలో అతి వేగంగా అభివృద్ధి చెందుతున్న నార్కెట్‌పల్లి వద్ద అతిపెద్ద DTCP టౌన్షిప్‌లో ప్లాట్లు చ॥గ॥ 9 వేలకు, 2 BHK హౌసెస్/గెస్ట్ హౌసెస్ 45 లక్షలకే. 9248123419 [M-1203200]

■ అబ్దుల్లాపూర్‌మెట్, బాటసింగారం, కొత్తగూడెం, మల్కాపూర్, తూప్రాన్ పేట్, పిగ్లిపురం, తారామతిపేట్, చౌటుప్పల్ లో ఓపెన్ ప్లాట్లు కొనబడును. ఫోన్: 9959619679. [HA-787469]

■ Near ORR గౌరెల్లి to భద్రాచలం NH.930 ఆనుకొని New HMDA వెంచర్ తారామతిపేట్‌లో అతి తక్కువ ధరలో ప్లాట్లు అమ్మబడును. 9703220333 [HA-10814]

■ 25 సెంట్ల భూమి కేవలం 5 లక్షలు మాత్రమే. ఎర్రచందనం ఫామ్ ల్యాండ్స్ చరిత్రలోనే అతి తక్కువ ధరకు భూమి + మొక్కలతో ఇస్తున్న ఏకైక సంస్థ. 90144 01479, 99598 36098 [B-773]

■ సంక్రాంతి ఆఫర్ బెంగళూరు హైవే @ షాద్‌నగర్ DTCP అప్రూవ్డ్ (LP No. 0003/2022) హౌసింగ్ & ఓపెన్ ప్లాట్స్, 100 Ft. రోడ్ ఫేసింగ్, స్పా.రి. Ready to Occupy. ఫోన్ : 9966752929. [HA-786817]

■ HMDA & DTCP Open Plots for sale on Sagar highway& Sri Sailam Highway Spot Registration, Bank Loans, 9493080626, 9640173579. [HA-10753]

PROPERTY FOR SALE

■ Industrial Shed for Sale at IDA Jeedimetla, 2300sq. yds. 4500sft. building, 12000sft shed, 12 Labour Rooms, 400 HP Power, Cont: 9030222221. 9440047578. [HA-7986]

■ Farmhouse 267 Sq. Yds @ 150acre Gated. Zaheerabad. Cell: 9538090865. [HA-08000]

Services

■ బాలాజీ గోల్డ్ : మీ బంగారం బ్యాంకులో గాని ఏ ఇతర సంస్థలో ఉన్నా మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును (స్పాట్ క్యాష్), తాకట్టు షిఫ్టింగ్ చేయబడును. 90320 40019. [T-1740]

■ USA B1/B2, F1 Dates Available, Contact St. Anthony's Immigrations Call: 9290861309 [HA-786784]

ASTROLOGY

■ శ్రీ దుర్గాదేవి జ్యోతిష్యాలయం పండిట్ మార్తాండరావు శాస్త్రీ. జన్మపత్రిక మీ రెండు హస్తరేకలు ఫోటో చూసి మీ జీవిత సంపూర్ణ భవిష్యత్తు శాస్త్రోముగా తెలుపగలరు. విద్య, ఉద్యోగం, వ్యాపారంలో లాభనష్టాలు, సంతానం, ప్రేమ వివాహం, కుటుంబ కలహాలు, వాస్తు/గ్రహదోషం, ఆరోగ్యం, విదేశీయానం, కోర్టు, మీకు ఎటువంటి సమస్యలకైనా 21 రోజుల్లో శ్రీ దుర్గాదేవి పూజ ద్వారా పరిష్కారం తెలుపగలరు. మలక్ పేట్, హైదరాబాద్. ఫోన్ : 8977279272. [HA-13157]

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ ఇంటి నుండి 100 రకాల ఉత్పత్తులతో రోజు సంపాదన. LED's, TVs, AC's Mobiles కొత్తవి కొన/అమ్మబడును. Emi, Credit Cardలో బ్యాలెన్స్ ఉన్నవారికి Spot పర్సనల్/బిజినెస్ లోన్స్ ఫైనాన్స్ సౌకర్యం. ఫోన్ 9100729447 [HA-2902]

■ మీ బంగారం బ్యాంకుల్లో గానీ, మార్వాడి షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా మా డబ్బు తో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును Ph: 9100329739 [H-776588]

■ అర్జెంటుగా మంచి 100% ప్రాఫిట్ గల బిజినెస్ కొరకు Investment Partner కావలెను Food (ministores) Genuine Person Call me 7674990470 [H-792642]

HEALTH CARE

■ మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరగడానికి, జాయింట్ పెయిన్స్, షుగర్‌కు. హైదరాబాద్ : హోటల్ శ్రీ కాస్టల్స్, కామత్ హోటల్ ఎదురుగా నాంపల్లి, స్టేషన్ రోడ్, ప్రతీ నెల 7, 14, 21 తేదీల్లో మందులు. [V-2515]

WATER PROOFING

■ AS వాటర్ ప్రూఫింగ్: బాత్రూమ్స్, సైడ్ వాల్స్, స్లాబ్స్, వాటర్ టాంక్స్, సంప్స్, ఎటువంటి బిల్డింగ్ లీకేజ్ అయినా కెమికల్స్‌తో 10 సం॥ గ్యారంటీతో బాగుచేయబడును. ఫోన్: 9346769137. [H-778957]

PERSONAL CARE

CHANGE OF NAME

■ I, Nenavath Shashi Kala W/o. W R Narlikar, R/o.: H.No. 4-9-123/3/b,LIG-229, M, M Huda Colony, Attapur, Bahadurpura, Hyderabad-T.S. has Changed my Name as Wooradi Supriya. [H-779939]

■ I, Naga Venkata Surya Rama Karthik Mylavarapu S/o. Venkata Rao M. R/o. H-5-12-77/1/A, F-201, Srivalli Residency, Mangapuram Colony, Moulali Housing Board, Hyd - 500040. have changed my name to Karthik Mylavarapu for all future purposes. [H-28093]

■ I, Muzamil Mujahed Maqsood, S/o Mujahedullah, R/o. Plot No. 19, Metro City 1, Balapur, Rachakonda-Rangareddy - 500005, Telangana, India that I have changed my name to Muzamil Mujahed for all future purposes. [HA-08217]

OLD AGE HOME

■ మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులలో ఉన్నా వారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd సంప్ర: 9949520296/7981467036 / 9346129997. [H-792643]

Wanted

■ అమెరికా వీసా కలిగి 45నుండి 55సం. వయస్సు ఇంటిపని, వంటపని & రెస్టారెంట్లో పనిచేయుటకు/బాబును చూసుకొనుటకు నాని (Nany) కావలెను. ఫోన్ : 9054003456. [H-792573]

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్‌టైం/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. నెలకు 10-15వేలు వరకు సంపాదన. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-776026]

■ ప్రముఖ ఆఫీస్ లో సెక్యూరిటీ గార్డ్స్, ASO, ఫీల్డ్ ఆఫీసర్స్, హౌ॥కీ. బాయ్స్, (M/F) కావలెను, 8-12 గం.లు. Age:18-40y. Qly:0-డిగ్రీ, జీ.12-20 వేలు, జూబ్లిహిల్స్. ఫోన్: 9063239926, 9154219926. [H-779924]

■ HR-Admin Operation DTP-Speed-60, Drivers, Office Boy (W.Vehicle) Security Guards for South Lalaguda Workshop, Qly: 10th pass 8hrs Salary 15K. Ph: 7569783139, 9493966889 [H-792698]

■ Wanted Tailor who can Stitch Western Garments for a Boutique in Banjara Hills with Excellent Finishing Ph: 9701601362. [HA-10035]

■ Urgently Wanted Female Computer Operator with Full Communication Skills, Contact: 9347644456. [HA-786783]

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఈ సెక్షన్‌లో ప్రకటనల కొరకు — జోన్ సెంటర్స్

సాక్షి క్లాసిఫైడ్స్ 3+2 3 ప్రకటనలకు చెల్లించండి, 2 ప్రకటనలు ఉచితంగా పొందండి

దిల్‌సుఖ్‌నగర్	9912348016	రాజేంద్రనగర్	9010202372
ఎల్.బి.నగర్	9912225475	కూకట్‌పల్లి	9912225476
తార్నాక	9010202751	బాలానగర్	9951602997
సికింద్రాబాద్	9010299013	మల్కాజ్‌గిరి	9505507562
చిక్కడపల్లి	9010188892	మెహదీపట్నం	9912225468
అబిడ్స్	9705144457	చందానగర్	9010213322
అమీర్‌పేట్	9505507563	ఉప్పల్	7095250115

హైదరాబాద్ సిటీ ఎడిషన్‌లో 5 ప్రకటనలకు రూ. 2280/- (4 లైన్లు), ప్రతి అదనపు లైనుకు రూ. 540/-

గమనిక : ఇకపై మీరు ఇచ్చే అన్ని ప్రకటనలపై 5% GST అదనం

వివరాలకు : 6-2-249/1, సాక్షి టవర్స్, రోడ్ నెం.1, బంజారాహిల్స్, హైదరాబాద్ - 34 Ph: 040-2325 6000, Ext : 6235 Cell : 9912225453

చైనా మాంజా అమ్మితే కఠిన చర్యలు

చేవెళ్ల సీఐ వెంకటేశ్వర్లు

చేవెళ్ల: ప్రభుత్వం చైనా మాంజ అమ్మకాలను నిషేధించిందని.. ఎవరైనా అమ్మకాలు చేపట్టినట్లైతే కఠిన చర్యలు తప్పవని చేవెళ్ల సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. మండల కేంద్రంలోని ఓ దుకాణంలో చైనా మాంజా అమ్ముతున్నట్లు పోలీసులకు సమాచారం అందింది. ఈ మేరకు శుక్రవారం పోలీసులు తనిఖీలు చేపట్టి దుకాణదారుడు ప్రశాంతిరెడ్డిపై కేసు నమోదు చేశారు. ఇతర వ్యాపారులు, ప్రజలు చైనా మంజా అమ్మడం, కొనడం చేయవద్దని సూచించారు. సంక్రాంతి పండుగకు ఇంటికి తాళం వేసి ఊర్లే వారు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

నెల రోజులపాటు ఈ-వేస్టేజ్ సేకరణ

లయన్స్ క్లబ్ జిల్లా మార్కెటింగ్ చైర్మన్ డాక్టర్ మహేంద్రకుమార్‌రెడ్డి

కందుకూరు: కందుకూరు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఎలక్ట్రానిక్ వేస్టేజ్ (ఈ-వేస్టేజ్) సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. లయన్స్ క్లబ్ జిల్లా మార్కెటింగ్ చైర్మన్ డాక్టర్ జి.మహేంద్రకుమార్‌రెడ్డి శుక్రవారం భూలక్ష్మి ఆస్పత్రిలో వృథాగా మారిన ఎలక్ట్రానిక్, ఎలక్ట్రికల్ వస్తువుల సేకరణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవ జీవనాన్ని సరళతరం చేసిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఆ సాంకేతికత తెచ్చే ముప్పునకు అనివార్యంగా గురికావాల్సి వస్తోందన్నారు. అటువంటి ఉపద్రవం నిరుపయోగమైన ఎలక్ట్రానిక్ వస్తువులు, ఉపకరణాలతో వస్తుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేలా ఈ వేస్టేజ్‌ను సేకరించి తిరిగి వాటిని రీసైకిల్ చేయడం ద్వారా పేదలకు అందుబాటులోకి తెచ్చే కార్యక్రమాన్ని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ చేపట్టిందన్నారు. లయన్స్‌క్లబ్ వ్యవస్థాపకుడు మెల్విన్ జోన్స్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఈ నెల 13నుంచి ఫిబ్రవరి 13వరకు ఈవేస్టేజ్ సేకరణ చేపడుతున్నామన్నారు. ఈ వేస్టేజ్ తెచ్చిచ్చిన వారి పేరున ఓ మొక్కను నాటి సంరక్షిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ తాళ్ల అంజయ్య, క్లబ్ కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, నిమ్మ అంజిరెడ్డి పాల్గొన్నారు.


ఈ వేస్టేజ్‌ను సేకరిస్తున్న లయన్స్‌క్లబ్ నిర్వాహకులు

కుల ధ్రువీకరణ పత్రాలు ఇచ్చే వరకు పోరాటం

అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మల్లేశం

షాద్‌నగర్: మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని దళితులకు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలను ఇచ్చే వరకు పోరాడుతామని అంబేడ్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కట్టెల మల్లేశం డిమాండ్ చేశారు. పట్టణంలోని పెన్షనర్స్ భవనంలో ఏర్పాటు చేసిన సంఘం కార్యకర్తల సమావేశానికి మల్లేశం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలోని రెండు వందల కుటుంబాలకు చెందిన దళితులకు అధికారులు ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కుల ధృవీకరణ పత్రాలు ఇవ్వకపోవడంతో వారు చదువుకు, ఉద్యోగాలకు, ప్రభుత్వ పథకాలకు దూరం అవుతున్నారని చెప్పారు. ఈ విషయమై ప్రజాప్రతినిధులకు, అధికారులకు ఎన్ని సార్లు విన్నవించినా ఫలితం లేకుండా పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కుల ధృవీకరణపత్రాలు ఇచ్చేంత వరకు పోరాటం ఆపమని హెచ్చరించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేశ్, జిల్లా అధ్యక్షుడు సుబ్రమణ్యం, జ్యోతి, కుమార్, యాదయ్య, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మల్లేశం

గంజాయి విక్రేతల అరెస్టు

1,700 గ్రాముల గంజాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్న పోలీసులు


గంజాయి విక్రయిస్తూ పట్టుబడిన నిందితులు

ఇబ్రహీంపట్నం రూరల్: గుట్టు చప్పుడుకాకుండా గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను శుక్రవారం ఆదిబట్ల పోలీసులు అరెస్టు చేశారు. ఆదిబట్ల సీఐ రవికుమార్ తెలిపిన ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తుని రావిచెట్టు వీధికి చెందిన న్యాకంటి చరణ్‌కుమార్ (35), కర్మాన్‌ఘాట్ ప్రాంతానికి చెందిన కంచ నరేశ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాడేరు నుంచి గంజాయి తీసుకువచ్చి కుర్మల్‌గూడ సమీపంలోని రాజీవ్‌గృహకల్ప ప్రాంతంలో స్కూటీలో పెట్టుకుని విక్రయిస్తున్నారు. సమాచారం అందుకున్న ఆదిబట్ల పోలీసులు దాడి చేసి వారి వద్ద 1,700 గ్రాముల గంజాయి, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి కేసు విచారణ చేస్తున్నట్లు సీఐ తెలిపారు.


పోలీసులు స్వాధీనం చేసుకున్న గంజాయి

ఊరెళ్తే సమాచారం ఇవ్వండి

షాబాద్/ఇబ్రహీంపట్నం రూరల్: సంక్రాంతి పండుగకు ఊర్లే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని షాబాద్ సీఐ గురువయ్యగౌడ్, ఆదిబట్ల సీఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం ఆదిబట్ల పీఎస్‌లో విలేకరుల సమావేశంలో రవికుమార్, షాబాద్ మండల కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో గురువయ్యగౌడ్ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పండుగకి ఊర్లే ప్రజలకు ఇంట్లో విలువైన బంగారు, వెండి ఆభరణాలు, డబ్బులు, బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలన్నారు. సెలవులలో బయటకి వెళ్తున్నప్పుడు సెక్యూరిటీ అలారం, సెన్సార్స్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సెంట్రల్ లాక్ సిస్టమ్ అమర్చుకోవాలన్నారు. తాళం వేసి ఊరికి వెళ్లాల్సి వస్తే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలన్నారు. మీ ఊరిలో, కాలనీలో ఎవరైనా అనుమానస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసు స్టేషన్‌కు లేదా 100 నంబర్‌కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు.


షాబాద్: బస్టాండ్ ఆవరణలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీఐ గురువయ్యగౌడ్

అంబేడ్కర్ ఆశయాలను సాధించాలి

- నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథం
- చింతలపల్లిలో అంబేడ్కర్ విగ్రహావిష్కరణ

ఆమనగల్లు: ప్రతీ ఒక్కరు డాక్టర్ బీఆర్. అంబేడ్కర్ ఆశయాలను సాధించేందుకు కృషి చేయాలని నాగర్‌కర్నూల్ ఎంపీ రాములు, రాష్ట్ర ప్రభుత్వ అధికార ప్రతినిధి మందా జగన్నాథం, ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యుడు ఆచారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని చింతలపల్లి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం పూలమాల వేసి నివాళి అర్పించారు. అనంతరం సర్పంచ్ మంజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ.. అంబేడ్కర్ ముందు చూపు వల్లనే పేదలకు రిజర్వేషన్లు అమలు అవుతున్నాయన్నారు. అనగారిన వర్గాల అభ్యున్నతికి జీవితాంతం పరితపించిన మహనీయుడన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, వైఎస్సార్ టీపీ ఇన్‌చార్జి అర్జున్‌రెడ్డి, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ రాఘవేందర్‌రెడ్డి, ఎంపీపీ అనిత, జెడ్పీటీసీ అనురాధ, వైస్ ఎంపీపీ ఆనంతరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, దళిత సేన అధ్యక్షుడు జేబీ రాజు, ఓయూ విద్యార్థి నేత శరత్, సీఐ ఉపేందర్, ఎస్‌ఐ సుందరయ్య, అంబేడ్కర్ సంఘం అధ్యక్షుడు బాలయ్య పలువురు నాయకులు పాల్గొన్నారు.


అంబేడ్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొన్న నేతలు